www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.


పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 121 | గురువారం | 27, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రాజ్యసభ బరిలో కేజ్రీవాల్!


- పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్
- జోరుగా మీడియా కథనాలు.. స్పందించని ఆప్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయకపోవచ్చు. మోడీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న యోచనలో ఉండివుండవచ్చు. ఈ క్రమంలో మిగతా 2లో..

## రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్‌తో తెలంగాణకు ఒరిగేదేమీ లేదు

- మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడు తున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక మిగతా 2లో..

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధమా..!?

- సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం
- అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం
- కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతుందని నివేదిక



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం మిగతా 2లో..

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

## ●మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున మిగతా 3లో..

## మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కెటిఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- ఎఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన మిగతా 2లో..

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

- గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు



జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. మిగతా 2లో..



## కుంభమేళాలో హరహరమహాదేవ్

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు మిగతా 2లో..



## వేములవాడలో శివరాత్రి సందడి

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్
- పొట్లపల్లి శివాలయంలో మంత్రి పొన్నం పూజలు

వేములవాడ,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం మిగతా 2లో..



## ఫార్మసీ రంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

- లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
- డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
- బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, మిగతా 2లో..

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమ

- మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ



హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి మిగతా 2లో..



## సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్

హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి మిగతా 2లో..



## దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య): నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధమా..!?

(మొదటి పేజీ తరువాయి)

విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.

# రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్‌తో తెలంగాణకు ఒరిగేదేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పిల్లర్ల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావులు నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.

ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు.

రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబిఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమీషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు.

తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాంరగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# కుంభమేళాలో హరహరమహాదేవ్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

# దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది.

ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

# వేములవాడలో శివరాత్రి సందడి

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి.

ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

### పొట్లపల్లి శివాలయంలో మంత్రి పొన్నం పూజలు

మహాశివరాత్రి సందర్భంగా జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని శివపార్వతులను కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్‌లలో దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు.

# సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తునును రాజకీయం చేసి లబ్ధిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

# ఫార్మసీ రంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషిఫలితంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది.

ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుదైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడు లను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేం దుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్య పక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదామని కిషన్‌రెడ్డి తెలిపారు.

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్!

(మొదటి పేజీ తరువాయి)

ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది. ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోడాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజ్రీవాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోడా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183





# ఎల్ బి నగర్‌లో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఎల్ బి నగర్ నియోజకవర్గం పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం, వనస్థలిపురం ఫేజ్-1 నందు శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయము, మన్సూరాబాద్ సహారా స్టేట్స్‌లోని శివాలయం,

జడ్జెస్ కాలనీ శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయము, ఎల్ బి నగర్ శివగంగా కాలనీ లోని శివాలయం నందు స్వామివారిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకం మరియు పూజాకార్యక్రమములు నిర్వహించారు.

ఆయా దేవాలయంలలో కమిటీ ప్రతినిధులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్, హరినాథ్, లక్ష్మణ్ గౌడ్, గోపాల్ చారి, కృష్ణ గౌడ్, నాగరాజు, వెంకటేష్, జాని భాయ్, కృష్ణా రెడ్డి, పాలడుగు ప్రసాద్ చౌదరి, మహేష్ నాయుడు, పృధ్వి చౌదరి, నరసింహ గౌడ్, అంజయ్య గౌడ్, రంగారెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులున్నారు.



## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని విద్యానగర్లో విషాదం చోటుచేసుకుంది. మహిళా ఏఆర్ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. సిద్దిపేట జిల్లా కోయడకు చెందిన కే అనూష 2020లో ఏఆర్ కానిస్టేబుల్కు ఎంపికై యాదాద్రి జిల్లాలోని హెడ్క్వార్టర్లో విధులు నిర్వహిస్తుంది. కుటుంబ సభ్యులు ఇష్టంలేని పెళ్లి నిర్ణయించారని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

## మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

**-ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**

**దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అని దేవరకొండ మాజి శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థకు హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన డా.భూక్య కృష్ణ నాయక్‌ను అభినందించిన ఓయు మిత్రబృందం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థకు హై కోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన డా.భూక్యా కృష్ణ నాయక్‌ని ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద సత్కరించారు. కృష్ణా నాయక్ సుమారు 16 సంవత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో ఉంటూ పేదల పక్షాన అనేక వాదనలు హైకోర్టులో వినిపించారు. న్యాయ శాస్త్రంలో పీహెచ్డీ చేసి సుమారు ఒక సంవత్సరకాలం సంగారెడ్డి లో ఉన్న ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్ గా పని చేశారు. నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ గారికి, అడిషనల్ అడ్వకేట్ జనరల్‌కి ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్, డా. రమేశ్ రాథోడ్, ఏజీపీ.కిషన్ నాయక్, డా.కృష్ణరాథోడ్, అడ్వకేట్.లక్ష్మణ్ నాయక్, డా.నాగేశ్వర రావు, చంద్రశేఖర్, గోపాల్, నాగేశ్వర్, విజయ్ మరియు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## భీమా నాయక్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం మాజీ బంజార సేవా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు స్వర్గీయ రమావత్ భీమా నాయక్ గారి 8వ వర్ధంతి సందర్భంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని బంజార భవన్ లో రమావత్ భీమా నాయక్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారు బంజార బిడ్డల కోసం చేసిన సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వడ్త్య దేవేందర్ నాయక్ ,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,శుక్కొ నాయక్,బంజార సేవా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు లక్ష్మ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచులు పాప నాయక్, లక్పతి నాయక్ ఎంఈఓ చందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయక్,బంజార నాయకులు గోపాల్ సింగ్, పాండు నాయక్, నాగేశ్వర్ రావు,లచ్చిరాం నాయక్, సుబ్బు నాయక్,యూత్ కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులు సాయి రాథోడ్,బంజార నాయకులు, యువకులు,బంజార అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## మహా శివరాత్రి పర్వదినాన శివ లింగానికి అభిషేకం చేసిన లింగంగౌడ్ దంపతులు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** ఆదిదేవుడైన శంకరునికి ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని నిబద్దతకు, అంచలంచల విశ్వాసానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో జాగారాలతో సృష్టి లయకారు నిగా శివున్ని భక్తి ప్రవత్తులతో కొలుచుకునే పండుగ మహా శివరాత్రి పర్వదినం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ సతీ సమేతంగా లింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన ఆ పరమ శివుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రాడ్యుయేట్స్ బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకి ఎమ్మెల్సీ కవిత మద్దతు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం

**- బీసీ నేత లింగంగౌడ్**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** కరీంనగర్ ,నిజామాబాద్ ,అదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్స్ బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రసన్న హరికృష్ణకు బీఆర్ఎస్ ఎంఎల్సీ కవిత మద్దతు తెలిపడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ స్వాగతించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పార్టీలు కూడా బీసీ నినాదాన్నే ఎత్తుకుంటున్నాయని అన్నారు. ప్రసన్న హరికృష్ణ గెలుపు బీసీల గెలుపుగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** మహాశివరాత్రి పర్వదిన వేడుకలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె



మాట్లాడుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆ యొక్క పరమశివుని ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లపుడూ సుఖాశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క కుటుంబంలో మంచి జరగాలని పేర్కొన్నారు

## రంజాన్ వేడుకలు పురస్కరించుకొని లైటింగ్ ఏర్పాటు చేసిన కార్పొరేటర్ కంది శైలజ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** రంజాన్ వేడుకలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ అంబర్‌నగర్ అల్కుబా మాజిద్ నందు స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వివిధ అధికారులతో కలిసి లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ... వచ్చే నెల రంజాన్ మాసలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను చేస్తామని పేర్కొన్నారు.



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న కుంభమేళా పరిసరాలు

**గుండాల, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** నేటితో ముగియనున్న కుంభమేళా.. పోటెత్తిన భక్తజనం సుద్దాల గ్రామ వాసులు ఎలా వెంకటేష్,పడకంటి జంగచారి, మరాఠీ వెంకటేష్ కుంభమేళలో పుణ్యస్నానం మాహాకుంభమేళా చివరి అంకానికి చేరడం, ఇదే రోజు మహా శివరాత్రి కావడంతో ప్రయాగ్ రాజ్ కు లక్షలాది మంది భక్తులు చేరుకున్నారు. పురాణ శ్లోకాలు చదువుతూ, మహాశివుడిని, గంగా నదీని కీర్తిస్తూ త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సుద్దాల గ్రామ వాసులు భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను వాళ్లు అనుభవించారు. ఈ మహా పర్వంలో తన అనుభవాలను పంచుకుంటూ ప్రాచీన భారతీయ భావజాలం, ప్రకృతి పట్ల గౌరవాన్ని కొనియాడారు.



ఈ సందర్భంగా సుద్దాల గ్రామ వాసులు మాట్లాడుతూ.. మహాకుంభ్‌కు రావడం ఒక అద్భుతమైన అనుభవం. మానవుడు ప్రకృతికి వేరు కాదు, దానిలో ఒక భాగమని భారతీయ తత్వశాస్త్రం మనకు నేర్పుతుంది. పాశ్చాత్య ఆలోచనలలో మనిషిని ప్రకృతి కంటే ఉన్నతంగా భావిస్తారు, కానీ భారతీయ సంస్కృతిలో నదులు, అడవులు, జంతువులు, పక్షులు, భూమి తల్లిని పూజిస్తారు" అని కొనియాడారు. పవిత్ర గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ స్థానంలో స్నానం అనుభవం అద్భుతంగా ఉందని, ఇది కేవలం ఒక మతపరమైన ఆచారం మాత్రమే కాదని, సహజ వనరుల పట్ల గౌరవం వ్యక్తం చేసే మార్గం కూడా అని అన్నారు. భారతీయ భావజాలంతో ప్రభావితం భారతీయ సంస్కృతిలో గణేశుడు, హనుమంతుడు వంటి దేవతలు మనిషి, ప్రకృతి ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయని సూచిస్తారని సుద్దాల గ్రామ వాసులు చెప్పారు. ఈ ఆలోచన ఆధునిక ప్రపంచానికి ముఖ్యమని, ప్రపంచమంతా భారతీయ జ్ఞానం నుండి నేర్చుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం భారతీయ సంస్కృతి నుండి నేర్చుకోవలసిన అవసరం ఉంది భారతీయ సంస్కృతిలో ప్రకృతిని గౌరవించడం, దానిని రక్షించడం శతాబ్దాల నాటి సంప్రదాయమని ఆయన నొక్కి చెప్పారు. మహాకుంభ్‌కు రావడం ద్వారా ఈ భావజాలాన్ని దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. "భూమి తల్లి మనుషులపై ఆధారపడి ఉండదు, కానీ మనం భూమి తల్లిపై ఆధారపడి ఉన్నాం. మనం ప్రకృతితో సామరస్యాన్ని నేర్చుకోవాలి, ఇందులో భారతీయ సంస్కృతి మనకు మార్గనిర్దేశం చేయగలదు" అని సుద్దాల గ్రామ వాసులు ఎలా వెంకటేష్,పడకంటి జంగచారి, మరాఠీ వెంకటేష్ అన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి అలయంలో ముస్లిం సోదరుల పండ్ల పంపిణీ

**మోత్కూరు,ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీలోని ప్రఖ్యాత కల్గిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భాన్ని మత సామరస్యతకు ప్రతీకగా మలుచుకుంటూ, స్థానిక మైనార్టీ( ముస్లిం) సెల్ మండల నాయకుడు షేక్ హనీఫ్ అధ్వర్యంలో ముస్లిం సోదరులు ఉపవాస చేసే భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.

భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, "మతాలు మారినా మానవతా విలువలు ఒకటే" అనే సందేశాన్ని చాటి, శివుని కృప అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తులకు పండ్లు పంపిణీ చేసినట్లు హనీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మతాల మధ్య



ప్రేమ, గౌరవానికి నిదర్శనంగా నిలిచిందని..భక్తులు,, స్థానికులు ముస్లిం సోదరుల ఔదార్యానికి సంతోషం వ్యక్తం చేసినట్లు చెప్పారు. సామాజిక మత సామరస్యతను ప్రతిబింబించే ఈ పండ్ల పంపిణీ పలువురికి ఆదర్శంగా నిలిచిందని ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులను అభినందించి, మహాశివరాత్రి పర్వదినం సమాజంలో శాంతి, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సమీర్, మొహమ్మద్ సాజిద్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బుర్ర యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, పట్టూరి అంజయ్య, జంగ కొమరయ్య, మొరిగాల శ్రీను, జంగ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**- వచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా, క్రైమ్ బ్యూరో, (వార్త వేదిక సూర్య):** అనుమానాస్పద ప్రమాదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన లక్ష్మాపురం, వేములకొండ గ్రామాల మధ్య ఉన్న మూసి వంతెన కింద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే వేములకొండ గ్రామానికి చెందిన కొలగానివెంకటేష్(58) మంగళవారం నాడు తాపీ మేస్త్రి పని నిమిత్తం లక్ష్మాపురం గ్రామానికి సుమారు మధ్యాహ్నం 02:00 గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్ళినారు. రాత్రి సమయం 09:00గంటల వరకు ఇంటికి రాకపోవడంతో తన భార్య ఫోన్ కాల్ చేయగా వస్తున్న అని సమాచారం ఇచ్చి ఉదయం వరకు కూడా ఇంటికి రాలేదు.

బుదవారం ఉదయం 06.00 గంటల సమయంలో వాకింగ్‌లో భాగంగా లక్ష్మాపురం గ్రామానికి చెందినా జోగుల నరసింహ మూసి బ్రిడ్జి కింద పడి ఉన్న వ్యక్తిని గమనించి చూడగా అక్కడి వ్యక్తి మరణించినట్లుగా నిర్ధారణ కావడంతో మోటార్ సైకిల్‌పై ఉన్న నెంబర్ ఆదారంగా గ్రామానికి సమాచారం అందజేయడంతో వారు వచ్చి చూడడంతో అక్కడ ప్రమాదం గురై మరణించింది తన తండ్రి అని నిర్ధారణ చేసుకుని, మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్ళుతూ తనకు తానుగా కాని, మరేదైన వాహనం డీ కొట్టడం వల్ల కాని మూసి బ్రిడ్జి కిందపడి చనిపోయినట్లు నిర్ధారించుకుని మృతుని కొడుకు కొలగాని మహేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు రామన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా
# నర్సిరెడ్డి గెలిపించండి



**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారినికై నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ ఉపాధ్యాయులను కోరారు. బుధవారం నాడు అనిల్ మోత్కూరు విలేఖరులతో మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల సంఘాల నుండి గత 6 ఏళ్ల క్రిందట యు. టి.ఎఫ్ నుంచి గెలిచారని...ప్రతి నిత్యం ఉపాధ్యాయులతో పాటు, ప్రజల మధ్య ఉంటున్నా నర్సిరెడ్డిని మరోకసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని అనిల్ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు.

## పూల రవీందర్‌ను ఎమ్మెల్సీగా
# గెలిపించాలి : నర్సయ్య



**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):** ఈ నెల 27న జరిగే నల్లగొండ, వరంగల్ , ఖమ్మం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బడుగు, బలహీన ఆశాజ్యోతి పూల రవీందర్ ను గెలిపించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య అన్నారు. బుధవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ సంఘాలు, అల్ జాక్టో, ఎస్.సి.ఎస్.టి బీసీ విద్యార్థి సంఘాల బలపర్చిన రవీందర్ ను బహుజను ఉపాధ్యాయులంతా ( సంఘాలను పక్కకు పెట్టి) రవీందర్ ను మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

## ఎస్.ఎల్.బి.సి.లో జరిగిన ప్రమాదంపై
## మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడిన తీరు బాధాకరం



**మోత్కూరు, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** ఎల్.ఎల్.బి.సి లో కార్మికుల జరిగిన ప్రమాదం పై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడటం తీరు చూస్తుంటే హాస్యపధంగా ఉందని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంణతం యాకుబ్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదంలో కార్మికులు ఉంటే ఎస్.ఎల్.బి.సి సందర్శించిన మంత్రి వాటర్, నీళ్లు కలవడం తోటే ప్రమాదం జరిగిందని మాట్లాడటం తీరు ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఎస్.ఎల్.బి.సి ఘటనకు జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి పూర్తిగా బాధ్యత వహించాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ వీరుడు గడ్డమీది పర్శరాములు గౌడ్ అలియాస్ కేసీఆర్**



**గుండాల, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):** సుద్దాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గడ్డమీది పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో విఫలమైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు. కేవలం 12 నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పట్టించుకునే నాధుడే లేరని ఉద్యమవిరుడు గడ్డమీది పర్శరాములు మండిపడ్డారు .తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోరారు.



## వెలిమినేడు కంఠమహేశ్వర స్వామి
# ఆలయంలో ప్రత్యేక పూజలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్**

**చిట్యాల, ఫిబ్రవరి 26(వార్త వేదిక):** మండలంలోని వెలిమినేడు గ్రామంలో శివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ హాజరైనారు.

ఈ కార్యక్రమంలో నాతి కిరణ్, అంతటి అంజయ్య, అంశాల శ్రవణ్ కుమార్, నాతి రాజు, గోలి నరేష్, బొంతల సాయి రెడ్డి, కొంపెల్లి అభి, పబ్బు శంకర్, జినకల వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కిక్కిరిసిపోయిన
## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం



**మోత్కూరు,ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య):** మహాశివరాత్రి సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు కిక్కిరిసిపోయారు. భక్తులు రామలింగేశ్వర ఆలయానికి దైవ దర్శనానికి వచ్చిన భక్తులు క్యూ పద్ధతిలో పాల్గొని భక్తులు శివలింగానికి, అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.




## నేడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, రామన్నపేట, ఫిబ్రవరి 26(వార్త వేదిక):** నేడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తహాశీల్దార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటలో జరగనున్నట్లు, రామన్నపేట మండలానికి సంబంధించి మొత్తం 59 మంది ఓటర్లు ఉన్నట్లు, అందులో 37 మంది పురుషులు, 22 మంది మహిళలు ఉన్నారని, పోలింగ్ పూర్తి అయిన అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని రిటర్నింగ్ అధికారి స్టేట్ వేర్ హౌసింగ్ గోడం అర్జల బావికి, పోలీసు వారి భద్రతతో చెరవేయనున్నట్లు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):** మహ శివారాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శివలింగా నికి అభిషేకాలు ప్రత్యేక



పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చేర్మెన్ గుండెగాని అయిలయ్య గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## పాలడుగులో ఘనంగా
# శివపార్వతుల కల్యాణోత్సవం

**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో శివాలయ గ్రామ ఉత్వవ కమిటి శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు



శాశ్రోకంగా పూజలు చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు అధిక సంఖ్యలో కల్యాణోత్సవంలో పాల్గొని తమ మొక్కులను తీర్చాలని దేవతలను వేడుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లకు
# రెవిన్యూ అధికారులు సర్వం సిద్ధం

**మోత్కూరు ఫిబ్రవరి 26( వార్త వేదిక సూర్య):** ఈనెల 27 జరిగే ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం నాడు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 132 పోలింగ్ బూత్‌కు పోలింగ్ బాక్సులు చేరుకున్నాయి. ఈ పోలింగ్ బాక్సులను తహాశీల్దార్ రాం ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.సుమన్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 26-02-2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,17,743 /-**

**శ్రీ స్వామి వారికి 808 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 39,800/- |
| ప్రధాన బుకింగ్ | - | 53,650/- |
| కైంకర్యములు | - | 1,000/- |
| సుప్రభాతం. | - | 4,700/- |
| బ్రేక్ దర్శనం. | - | 78,300/- |
| వ్రతాలు | - | 67,200/- |
| వాహన పూజలు | - | 13,200/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 19,450/- |
| పాతగుట్ట | - | 12,860/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,98,500 /- |
| యాదఋషి నిలయం | - | 37,382/- |
| సువర్ణ పుష్పార్చన | - | 41,000/- |
| శివాలయం | - | 33,596/- |
| శాశ్వత పూజలు. | - | 15,000 /- |
| పుష్కరిణి | - | 900/- |
| ప్రసాదవిక్రయం | - | 8,30,790/- |
| లాకర్స్ | - | 180/- |
| అన్నదానం | - | 2,316 /- |
| విమాన గోపురం | - | nill/- |
| లీజెస్ | - | nill/- |
| ఇతరములు | - | 17,919/- |






# బస్వాపురం ప్రాజెక్టు పూర్తి కోసం తక్షణం రూ.300 కోట్లు కేటాయించాలి

- వడపర్తి కత్వలోకి ప్రాజెక్టు నుండి నీళ్లను అందించడానికి కాల్వకు 6 కోట్లు కేటాయించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ డిమాండ్



యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
రాష్ట్ర ప్రభుత్వము బస్వాపురం రిజర్వాయర్ కు తక్షణం 300 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వ వరకు కాల్వను పూర్తి చేయడానికి 6 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి పరిధిలోని వాగు చెరువును, చౌకులతండా దగ్గర నిర్మాణం అవుతున్న కాలువను రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంకు 300 కోట్ల రూపాయలు కేటాయించి విడుదల చేస్తే నిర్వాసితులుకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించడానికి, ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు.

ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రి , నీటిపారుదల శాఖమంత్రి బాధ్యత తీసుకొని వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి విడుదల చేయాలని సూచించారు. భువనగిరి మండల పరిధిలోని అత్యంత కీలకమైన వడపర్తి కత్వను నింపితే భువనగిరి, బీబీనగర్ చెరువులు నింపడంవల్ల వాటి ఆధారంగా పదుల సంఖ్యల గ్రామాలలోని చెరువులు నిండుతాయని వందలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయని తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం చౌకులతండ నుండి వడపర్తి కత్వ వరకు కాల్వ తీయడానికి ప్రతిపాదన ఉన్నదని ఈ కాల్వ నిర్మాణానికి కేవలం 6 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి కావడానికి అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వము ఈ 6 కోట్ల రూపాయలను కేటాయించి విడుదల చేసి కాలువను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రానున్న కాలంలో ప్రాజెక్టు పూర్తి కోసం, కాలువల నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి పాండాల ఆంజనేయులు, నాయకులు తెల్జూరి మాణిక్యం, రైతులు ఎర్ర మహేష్ , మేడబోయిన బాలయ్య , ముత్తయ్య, పెద్దగోళ్ల సుదర్శన్, బాలయ్య , జిన్నా రామచంద్రం , శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఎల్‌బిసి టన్నల్ పనుల్లో జరిగిన ప్రమాద పనులను పర్యవేక్షించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
ఎస్ ఎల్ బి సి టన్నల్ పనుల్లో జరిగిన ప్రమాద పనులను బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షించారు.

అక్కడ కార్మికులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటుతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మోగదాల రమేష్, అంతటి బాలరాజు, కొయ్యడ సైదులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

హైదారాబాద్, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎంపిక చేసిన ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమం భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పురాతన స్పటిక లింగ మహా దివ్య క్షేత్రం శివపురి కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయము, శ్రీ లక్ష్మీగణ పతి కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయాలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లింగార్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రతినిధులు ముదిగొండ సోమశేఖర్, డాక్టర్ జాల సత్యనారాయణ, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్తలు అచ్యుతుని వి శేషగిరి రావు, లక్ష్మీ, హైమావతమ్మ, ఎ ఉమాశంకర్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరు హరినాథ్, టిటిడి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ టి సురేందర్ అయ్యుళ్వార్, భక్త మహాశయులు రాధ, జ్యోతి, శ్రీదేవి, యశస్విని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జే సంతోష్ రెడ్డి, నర్సిరెడ్డి, సుష్మా, పల్లవి తదితర భక్తులు అర్చక పురోహితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య అధిక సంఖ్యలో పాల్గొని ఓం నమశ్శివాయ అంటూ అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు. టిటిడి కంకణాలు భగవద్గీత పుస్తకాలను భక్తులకు అందజేయడం జరిగింది.



# శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ మండలంలో నీ పడమటిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో PACS చైర్మెన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సంకు కొండల్ రెడ్డి, చైర్మెన్ పల్లా వెంకట్ రెడ్డి, పల్లా శ్రీకాంత్ రెడ్డి, పల్లా శ్రీనివాస్ రెడ్డి, శైలెందర్ రెడ్డి, పాత్లవత్ దస్రు నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, యాదయ్య, అంజి, బాలు తదితరులు పాల్గొన్నారుద.



## ఉమామహేశ్వర స్వామికి పుస్తె మెట్టలు సమర్పణ

రామన్నపేట, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహొత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ కళ్యాణ మహొత్సవానికి మాజీ ఎంపిటిసి గాదె పారిజాత ముకుంద హాజరై స్వామివారికి పుస్తే మెట్టెలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుమ్మిడి రాంరెడ్డి సరళ దంపతులు, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, కట్ట యాదయ్య, మన్నెం పద్మారెడ్డి, చోల్లేటి ప్రభాకరాచారి, మిరియాల శ్యాంసుందర్, మామిడి పాండు రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శివుని పల్లకిలో ఊరేగింపు

మోత్కూరు, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
మోత్కూరు పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నుంచి శివుని పల్లాకిలోఊరేగింపుగా కొత్తబస్టాండ్ నుంచి , శ్రీకాంతాచారి, చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌర్తస్థా వరకు వెళ్లింది ఉపవాస ఉన్న భక్తులు, ప్రజలు మంగళహారతులతో శివుని స్వాగతం పలికి తమ దైవభక్తిని చాటుకున్నారు ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, బీసుయాదగిరి సంతోష్, బాపని వెంకన్న, పోచం హరిప్రసాద్, ఎడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పండ్లు పంపిణీ చేసిన గుండ్రాంపల్లి హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు

చిట్యాల, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులకు గుండ్రాంపల్లి లోని శ్రీ



హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులకు పంపిణీ చేయడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమానికి గ్రామానికి చెందిన చెరుకు స్వామి గౌడ్ సహకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మహా శివరాత్రి శుభాకాంక్షలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య):
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్లో నూతన శివాలయంలో బత్తుల విప్లవ కుమార దంపతులు మహా శివరాత్రి సందర్భంగా మహా శివలింగానికి పాలాభిషేకం చేసి అనంతరం ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భక్తి, శ్రద్ధ, మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన మహా శివరాత్రి పర్వదినాన్ని



సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ పవిత్రమైన రోజున భగవంతుడు శివశంకరుడు మన జీవితాలలో శాంతి, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలన్నారు. మహా శివరాత్రి మనం భగవంతుని సేవలో ఉండి, సత్కార్యాల్లో నిమగ్నమై ఉండటానికి చక్కని అవకాశం. ఈ దివ్యమైన రోజు, ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, సమృద్ధిని కలిగించాలని కోరుకుంటున్నా నీ తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి**

**దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,**
**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.బుధవారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమావత్ నర్సింహ,మాజీ సర్పంచ్ మాడం సత్తయ్య, మాడం రాములు,ఇస్లావత్ అభిషేక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## హాజ్రత్ జిందేషా మదార్ సాహేబ్ దర్గ షరిప్ ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న రమావత్ రవింద్ర కుమార్ నాయక్, కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామం లో హాజ్రత్ జిందేషా మదార్ సాహేబ్ దర్గ షరిప్ ఉర్సు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో





గోడకొండ్ల మాజి సర్పంచ్ కొండురు శ్రీదేవి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సిహ్మా పులిరాజు గ్యార పోషయ్య నిరంజన్ ఇలియస్, ఇబ్రహిం అజిమ్ జగన్ గోపి, పర్విన్ వెంకటేష్ మోతిరాం, దుర్గయ్య క్రిష్ణ జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయాన్ని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రక్కన ఉన్న శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో దేవరకొండ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్,



నేరడగుమ్ము మాజి ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ పాప నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, పోగిళ్ళ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య,సుభాష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,భక్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# శ్రీశైలంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూజలు

**టన్నెల్లో చిక్కుకున్న 8 మంది క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్న మంత్రి.**

నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 20 6.( వార్తా వేదిక సూర్య): మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎస్ ఎల్ బీసీ టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది సురక్షితంగా తిరిగిరావాలని వేడుకున్నాన్న కోమటిరెడ్డి లక్షలాది మంది రైతులు, ఫ్లోరైడ్ భాదితుల జీవితాలను మార్చే టన్నెల్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్ట్ పనులు కొనసాగాలని ఆ దేవదేవుణ్ణి వేడుకున్నారు.

# శివరాత్రి పురస్కరించుకొని శివాలయాలలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 26. (వార్త వేదిక సూర్య): నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పానగల్ లోని పచ్చల సోమేశ్వర, ఛాయా సోమేశ్వర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు.. ఆ పరమశివుని... కరుణాకటాక్ష వీక్షణాలు.. నల్లగొండ ప్రజలపై ప్రసరించి ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగి ఉండాలని ప్రార్థించామన్నారు.

పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయం,పచ్చల సోమేశ్వరా లయం, వెంకటేశ్వరాలయాల అభివృద్ధి కొరకు... గతంలో నిధులు కేటాయించామని, ఆ నిధులను మరింత పెంచి, చారిత్రాత్మకమైన,



అతి పురాతనమైన ఈ ఆలయాల వైశిష్ట్యాన్ని పెంపొందించే విధంగామరింత అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్,


జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్లు, కొండూరు సత్యనారాయణ రావుల శ్రీనివాస్ రెడ్డి, మారగోని గణేష్ స్థానిక నాయకులు, సూర మహేష్, పెరిక యాదయ్య, తక్కెళ్ళ అశోక్,ఆకునూరి పురుషోత్తం, శాగంటి రాములు , అక్కినేపల్లి గణేష్, రూపని రాములు, రూపని యాదగిరి,మంద శివయ్య, శాగంటి వెంకన్న,యాదగిరి, బొంత జానీ, సూర లింగరాజు, రూపని నరసింహ, తెలుసూరి మల్లయ్య, పోమలపల్లి లక్ష్మయ్య తదితరులు వెంట ఉన్నారు.

# శివన్నామస్మరణతో మారుమోగిన కొండమల్లెపల్లి పట్టణం

దేవరకొండ ఫిబ్రవరి 26 న్యూస్ (వార్త వేదిక సూర్య): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లే పల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కొండమల్లే పల్లి చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో బుధవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి, పురోహితుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున పురోహితులు దేవత మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు భారీ ఎత్తున పాల్గొని శివనామస్మరణంతో కొండమల్లేపల్లి పట్టణం మారుమోగేలా అంగరంగ వైభవంగా ఘనంగా పూజలు నిర్వహించారు .ముఖ్యంగా శివుడికి పంచా మృతాలతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాయని మాధవరెడ్డి మాట్లాడుతూ హిందువులు కుటుంబ సమేతంగా వచ్చి ఆలయాలలో పూజలు నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత తో పాటు ఐక్యత, మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. మన భావితరాల పిల్లలకు భారతీయ సంస్కృతిని అందజేసిన వారం అవుతామన్నారు.









భారతదేశం మన హిందూ మతంలో గొప్ప సంప్రదాయాన్ని అందించిందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష, జాగరణ ,భజన కార్యక్రమాలుంటాయన్నారు. అంత శివుడి ఆశీర్వాదం అన్నారు

# శివునికి కోడె దూడ అప్పజెప్పిన కొత్త బాయి గ్రామానికి చెందిన పిల్లి శ్రీను

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన పిల్లి శ్రీను- సత్తమ్మ దంపతులు







మహాశివరాత్రి సందర్భంగా బుదవారం స్థానిక శివాల యంలో ఏడాదిన్నర కోడెదూడను మహా శివుడికి అప్పజెప్పారు. శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడెదూడకు అలంకరణ చేసి తన మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు శివాలయంలో పూజలు జరుపుకోవడం సంతోషకరమ న్నారు. గ్రామానికి చెందిన యువరైతు దేవుడికి కోడె దూడను అప్పజెప్పడం సంతోషదాయకమన్నారు. దీనివలన ప్రజలలో భక్తి భావం పెరగడంతో పాటు ఆవులకు సంతాన ఉత్పత్తి సమయంలో కృత్రిమ దర్భ గర్భాదారణ కాకుండా ఆవులున్న రైతులకు ఉపయోగపడుతుందన్నారు. దేవుడి మొక్కు తీర్చడంతో కొత్తబావి గ్రామ ప్రజలు దేవుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము ,పిల్లి కృష్ణ,ఉప్పల ఎంకయ్య ,రాజమోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు దాసరి దుర్గయ్య, పిల్లి వెంకటయ్య, వీరగట్ల వెంకన్న, పిల్లి గిరి, మావిళ్ళ వెంకన్న ,పిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శివుని అనుగ్రహం ప్రజలందరిపై వుండాలి

**- కేతావత్ బీల్యా నాయక్**

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామం లోని శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ శివుని అనుగ్రహం తో అందరు అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కొరుక్కుంటున్నాను ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మొగుతాల దుర్గయ్య, గోవర్దన్ రెడ్డి, పడకంటి కృష్ణ, నిరంజన్,ఆలంపల్లి వెంకటేష్,



చంద్రయ్య,బోదాసు జంగయ్య,పోలే జంగయ్య నర్సిహ్మా పాండయ్య మదు, జైపాల్ నాయక్ మోతిరాం తదితరులు పాల్గొన్నారు



## రేపాని ఇద్దమ్మ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): దేవరకొండ మండలం పరిధిలోని కమలాపురం మాజీ ఉప సర్పంచ్ రేపాని ఇద్దమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం కమలాపురం గ్రామంలో ఇద్దమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఇద్దమ్మ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు ఇద్దమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేనవత్ కిషన్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య కసిరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి

దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంత గ్రామము చింతకుంట్లలో ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యులు కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్



దూదిపాల వేణుధర్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో ఉమ్మడి చింతకుంట్ల గ్రామ ప్రజలతో పాటు మల్లేపల్లి మండలము మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై శివుని దీవెన ఉంటూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేణుధర్ రెడ్డి ఆ శివుని ఆకాంక్షించారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




# మంచి ప్రదర్శనలు ఇవ్వాలనేదే నా ఉద్దేశ్యం

**- భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా**

భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అద్భుతమైన ప్రదర్శనకు గాను ఐసీసీ గౌరవాలను అందుకున్నాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బుమ్రా, "సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ"తో పాటు ఐసీసీ పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందుకున్నాడు. అంతేకాక, అతను ఐసీసీ టెస్ట్, టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో చోటు సంపాదించాడు.పాకిస్థాన్‌తో భారత్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌కు ముందు, బుమ్రా దుబాయ్‌లో తన అవార్డులను స్వీకరించాడు. ఈ సందర్భంగా తన చిన్ననాటి హీరోలు గెలుచుకున్న ఈ అవార్డు తనకూ దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. "చిన్నప్పుడు ఈ ట్రోఫీని చాలా మంది దిగ్గజ ఆటగాళ్లు గెలుచుకున్నారు. ఇప్పుడు నేనూ అదే గౌరవాన్ని పొందడం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని బుమ్రా వ్యాఖ్యానించాడు.2024లో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడు. టెస్టుల్లో 71 వికెట్లు తీసి అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్‌లో జరిగిన పురుషుల T20 ప్రపంచకప్‌లో కూడా అతని ప్రభావం స్పష్టంగా కనిపించింది. తన అసాధారణ బౌలింగ్‌తో భారత్‌ను 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ గెలుచుకునేలా చేశాడు. టెస్టుల్లో 14.92 సగటుతో వికెట్లు తీసిన బుమ్రా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ టూర్‌లలో తన దూకుడు చూపించాడు. T20 ప్రపంచకప్‌లో 4.17 ఎకానమీతో 15 వికెట్లు తీసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు."మేము గెలిచిన T20 ప్రపంచకప్ ఎప్పటికీ ప్రత్యేకమే. 2024లో మా టీమ్‌కు అనేక అనుభవాలు ఎదురయ్యాయి. టెస్టులు ఎక్కువగా ఆడాం, కొత్త పరిస్థితులను ఎదుర్కొన్నాం. ఈ ప్రయాణం నాకు చాలా నేర్పింది. భవిష్యత్తులో కూడా మంచి ప్రదర్శనలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను" అని బుమ్రా చెప్పాడు. ఈ ఏడాది ప్రారంభంలో వెన్నునొప్పి కారణంగా బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే, మహ్మద్ షమీ గాయంతో దూరంగా ఉన్న సమయంలో బుమ్రా భారత్ బౌలింగ్ యూనిట్‌ను ముందుండి నడిపించాడు. షమీ తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత, అతని కమ్‌బ్యాక్‌పై బుమ్రా సంతోషం వ్యక్తం చేశాడు. "అతను చాలా కాలం గాయంతో బాధ పడ్డాడు. కానీ ఇప్పుడు తిరిగి వచ్చి మళ్లీ తన బౌలింగ్ నైపుణ్యాన్ని చూపిస్తు న్నాడు. అతను జట్టుకు మరింత సహాయపడతాడని ఆశిస్తున్నాను" అని బుమ్రా అభిప్రాయపడ్డాడు. భారత బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణిస్తోండగా, బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో తన జట్టుకు మరింత విజయాలు అందించాలని కోరుకుంటున్నాడు.

# టాప్5లోకి దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ

**ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల**

ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్-5కి చేరుకున్నాడు. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక బాబర్ అజామ్, శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. యంగ్? క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా, కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్?కు చేరుకున్నారు. మరోవైపు, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్? స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ప్రస్తుత జట్టులో రాణిస్తున్న టీమ్ఇండియా స్టార్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలకు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా, షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు.ఇదిలా ఉండగా, ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఈ సారి ఎటువంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్? మహ్మద్ నబీ టాప్? పొజిషన్?లో ఉండగా, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్?కు వన్డేల్లో ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్?గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్?లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్?లోనే విరాట్ మరో ఘనత సాధించాడు. ఇప్పుడా స్కోరే తన ర్యాంకింగ్స్? మెరుగుపడేందుకు దోహదపడిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.కాగా, ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 52వ సెంచరీ నమోదు చేశాడు.




# వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి

- ఆలయ అభివృద్ధికి కేసీఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం
- సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి
- కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం
- రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారు
- వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**వేములవాడ, ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య):** ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.




# రాహుల్ గాంధీ పేరిట భట్టి పూజలు

- రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి
- రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు,
- జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి
- మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వైరా, ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రజలు సబీక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమంగా ఉండాలని, అభివృద్ధి చెందా లని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మిపురంలోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలోనీ శివాలయంలో, చింతకాని మండలం నేరేడ, ముదిగొండ మండలం వల్లభి శివాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులందరి పేరుపేరునా డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. వారంతా సుభిక్షంగా ఉండాలని, మంచి కీర్తిని గడించాలని డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు.

ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

**జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**

**ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు**

**గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి26(వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్ లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువజామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.





## అందమా అందమా అంటూ '8 వసంతాలు' ఫస్ట్ సింగిల్

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. MAD ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి 3న విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాట కోసం బ్లాక్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. వనమాలి రాసిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆవని మల్హర్ పాడారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది.

## 'టుక్ టుక్' మ్యాజిక్‌తో ఎంటర్‌టైన్‌మెంట్

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం



'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది. యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ " సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచి వినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది' అన్నారు.



## మళ్ళీ వస్తున్న బాలయ్య 'ఆదిత్య 369'

నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీ దేవి మూవీస్ సంస్థ నిర్మించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' నేటి సాంకేతికతలకి అనుగుణంగా డిజిటలైజ్ చేయబడి ఈ సమ్మర్ లో గ్రాండ్ రీ-రిలీజ్ కి సిద్దం అవుతో%శీ%ది. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీ కృష్ణదేవరాయలుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శక నైపుణ్యం, ఎస్. పి బాల సుబ్రహ్మణ్యం గాత్రం-సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బుర పరిచే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతీ ఒక్కరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్రలు పోషించారు. చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో సినిమాలు ఉన్నా , కొన్ని ప్రజల హృదయాల్లో, కళాభిమానుల లైబ్రరీలలో ఉండిపోయేవి, వాళ్లు ఎప్పుడూ మాట్లాడుకునేవి ఉంటాయి... ఆ కోవకు చెందిన చిత్రమే 'ఆదిత్య 369'.




## మార్చి 7న తెలుగులో 'ఛావా'

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ 'ఛావా' తెలుగు రిలీజ్ కు సిద్ధంగా ఉంది! మొదట హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా ఇప్పుడు మార్చి 7, 2025న తెలుగులో డబ్ చేయబడి థియేటర్లలో విడుదల కానుంది. సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ అయిన ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఛావా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ ఛావా సినిమాప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్.

దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన ఛావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు, రష్మిక మందన్న యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారాబాయిగా నటించారు. ఫిబ్రవరి 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది, కేవలం 11 రోజుల్లో భారతదేశంలో ?417.20 కోట్ల GBOCని అధిగమించింది.

## ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి జీవన్ కుమార్ నటించిన ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. విగ్ పెట్టుకునే విజ్ఞాన్ కుమార్ ఇంగ్లీష్ రాకున్నా ప్రాజెక్ట్ మేనేజర్ గా తన టీమ్ ను ఎలా లీడ్ చేశాడు, ఇలాంటి ప్రాజెక్ట్ మేనేజర్ తో ఇతర ఎంప్లాయిస్ ఎలాంటి పాట్లు పడ్డారు అనేది ఎంటర్ టైనింగ్ గా ఉండబోతోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## యాక్షన్-ప్యాక్డ్ టీజర్ "మిస్టర్ ఎక్స్"

ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోఎస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మిస్టర్ ఎక్స్. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు.

ఈ టీజర్ భారతదేశ సీక్రెట్ సర్వీస్ లోని హీరోల జీవితాల గురించి ఇంటెన్స్ యాక్షన్-ప్యాక్డ్ కథనాన్ని అందిస్తుంది. మంజు వారియర్ వాయిస్ ఓవర్ మిస్ అయిన న్యూక్లియర్ డివైజ్ గురించి తెలియజేస్తుంది,"మనం దానిని భద్రపరచకపోతే, ఏ క్షణంలోనైనా ఎక్కడైనా ఎటాక్ జరగవచ్చు" అని ఆమె చెప్పడం ఉత్కంఠతని పెంచింది. ఆ డివైజ్ ట్రాక్ చేయడానికి, ఎటాక్ ని ఆపడానికి ది ఎక్స్ ఫోర్స్ - ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్



నేతృత్వంలోని ఎలైట్ గూఢచారుల బృందం తెరపైకి వస్తోంది. అయితే, టీజర్ టీంలో జరిగే ద్రోహాన్ని సూచించడంతో సినిమా డార్క్ సైడ్ ని ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతుల్య రవి, రైజా విల్సన్, అనఘ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**